# పల్లెటూళ్లు

### తర్లుపాడు.

మంచినీళ్ల దిగుడుబావిని అమ్మవార్ల స్నానాలతో గలీజాచేస్తున్నారు. చేదుడుబావిగా మార్చమని అధికారులకు మనవి.

గుడ్డలకోటాదార్లకు గుడ్డ వచ్చీరాకముందే, పెద్దపెద్దోళ్లు సైందివచ్చి పెరుక్కుపోతున్నారు. ఆ లాంటి వారివల్లె పెద్దబుట్టలో రు 200 ల గుడ్డలు వేసికొనిపోయారు. ఇక పేద సాదకు ఇంకా కోటారాలేదని చెప్పక వర్తకులు ఏలాంచెప్పుతారూ?

ఈవూళ్లో న్యూసెన్సు కేసులు జాస్తవుతున్నందుకు యెవరు కారణమంటారు? —పౌరుడు.

### ఆత్మకూరు.

మనియార్డర్లు ఫోర్జరీచేసి వాడుకున్నాడని ఆత్మకూరు పోస్టుమేటాను అరెస్టుచేశారట. ఇంట్లో సోదా చేస్తే కొన్నిలెటర్లు వగైరా బట్వాడా కావలసినవి వుండినవట. విషయం పోస్టల్ యెంక్వయిరీలో వున్నది. —శివయ్య.

### దామరమడుగు.

పేద నిక్కికి కొత్తగా గుడ్డ దొరకడమేలేదు. మహారాజులకేమిలేంది తక్కెగరేసి బ్లాకుమార్కెటులో కావలసినంత తెచ్చుకుంటారు. పేదవాళ్ళ సంగతి ఆలోచించేదిక్కే కనుపడలేదు. —రమణారెడ్డి.

### సర్వేపల్లి.

బియ్యంతోపాటు చిల్లరగా వడ్లుఅమ్మించిన పేదసాదా దంచుకోనితింటారు. కూలిగిట్టుతుంది. ఆరోగ్యంగుంటారు.

మావూరిమీదుగా ఈవూరుకు పోయేబస్సు నెలకు పదిరోజులు తప్పకవస్తుంది. ప్రజలకు యెంత యిబ్బందో వాళ్లకేమిగాని బస్సుయిన్‌స్పెక్టరు యీ సంగతి కాగితంమీదకాకుండా స్వంతంగా యెప్పుడన్నా చూచాడా?

బ్లాక్ మార్కెటులోతెచ్చి పబ్లిక్ మార్కెటులో నేను వస్తువుల అమ్మలేను. క్షమించండి.

—కా. వెం. రంగయ్య.

### చోడవరం.

విద్యార్థికాంగ్రెస్ ప్రథమవార్షికోత్సవం 30 తేదీ మధుసూధనరావుగార ధ్యక్షతన జరిగింది. యం. కామేశ్వరరావు. యం. నరసింహమూర్తి, పేరి శ్రీరామమూర్తిగార్లుపన్యసించారు. —రమణయ్య.

### సైదాపురం.

కోటంరాజు లక్ష్మీనారాయణరాజు పేదలకు, అన్నివిధాలా తోడ్పడుతారు. దరిపేంద్రలు వగైరాబెట్టి పేదలకు అన్నదానం వగైరాలు చేస్తుంటారు. శేషసౌర్రి యిబ్బందిపెట్టింది. అధికారులు సహాయం చేయడం మంచిది. —ముసాఫిర్.

### కురిచేడు

బండిపట్టాలు నాగిరెడ్డిపల్లె వర్తకుడుతెచ్చి నికటి రేటులో అమ్ముతుంటే మహానంద పోలీసులకు సాక్షులతో రిపోర్టుయివ్వగా పోలీసులువున్న పట్టాలస్టాకు అయిపోయేదాక నిద్రపోయి అది తమ అధికారంలో లేదంటారు. యీవిషయం కలెక్టరుకు. జిల్లా సూపరంటెంటుకు రిపోర్టులు పోయిని పాదిలె వర్కిలు విచారణలోవున్నవి.

*

నాగిరెడ్డిపల్లె వ్యక్తినకరు పక్క చుక్కలో గుడ్డలు తెస్తుంటే ఎదోదయ్యం బెదరించి ముప్పయిలాగించట. ఆట్నే యీ దెయ్యాలకు మంత్రగాడులేడా?....

### కంకణంపాడు

వెంకటగిరి ఎస్టేటులోని కంకణంపాడుచెరువుకు పాలేరు ఆనకట్టవల్ల అనాదినుండి నీటివసతువుండెను. ఆనకట్ట తెగిపోయింది. పైర్లు పండుటలేదు. రిపేర్లు జరిగిస్తే 7, 8 వేల యకరాలు పొగగును.

### రంధ్రాన్వేషి: - - - - -

(మొదటిపేజీ తరువాయి)

కాశ్రీయంకాగలదు. దీనికికోదు. కస్తూరిదేవినగరంలో కూర్చున రైలుకట్ట అనుకోనివున్న పిలెను ఇంకా అక్వయరుచేసి రోడ్డువేయకపోవడం చాలా యిబ్బందిగావున్నది. దానిసిగావి, కలీటుమాన్యంగావి టౌనుప్లానింగ్‌చట్టంక్రింద సాగుబడిచేయరాదు. రైతులు సాగుకు ప్రయత్నం చేస్తున్నారు. దీనిని వెంటనే ఆపచేయించవలెను.

కమీషనరుగారు యిట్లాంటిపనులు చకచకాచేసి, నరసింహంమూర్తికి మంచిపేరు సంపాదించుకోవాలని వాంఛిస్తున్నాం.

కలీటుమాన్యమంటే గమనంవచ్చింది: దానివిషయం గచ్చపొదగాడవలో పడినట్లున్నదే! త్వరలో అమ్మకానికివచ్చేటట్లులేదు. వచ్చినా టైటిల్ గందరగోళంగావుండేటట్లున్నది. కాబట్టి మునిసిపాలిటీవారే అక్వయరుచేస్తే చిక్కుతీసి కొవ్వుబెట్టినట్లుంటుంది గదా!

పి. ఏ. నరసింహారావుగారు అక్వైర్‌తీర్మానం పెడతానన్నారే ఏమైంది?


ప్రతిభా వారి

ప్రఖ్యాతిగన్న

# ముగ్గురు మరాటీలు

★

మూడోవారం

నెల్లూరు క్రొత్త హాలులో

*


బెజవాడ ---------- లక్ష్మీటాకీస్
విశాఖపట్నం ------ పూర్ణాథియేటర్
కాకినాడ ---------- క్రౌనాటాకీస్
రాజమండ్రి -------- మినర్వాటాకీస్
గుంటూరు --------- న్యూసిటీటాకీస్
తెనాలి ------------ వెంకటేశ్వర

2-వ వారం

విజయనగరం ----- పూర్ణాథియేటరు
ఏలూరు --------- రామకృష్ణటాకీసు
బందరు --------- బృందావనటాకీసు
భీమవరం ------- వెల్‌కంటాకీసు

★

డైరెక్టరు – ప్రొడ్యూసరు
జి. బలరామయ్యా




— తారాగణం —

| | | |
|---|---|---|
| కన్నాంబ | .... | జి. వి. సుబ్బరావు |
| కుమారి | ... | సి.హెచ్. నారాయణరావు |
| కమలకుమారి | ... | జి. నారాయణరావు |
| రాజరత్నం | .... | గాదేపల్లి రామయ్యా |
| సౌదామిని | .... | నాగేశ్వరరావు |

★


Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.